
# నవభూమి

## జిల్లా అనుబంధం

16 జనవరి,2024 గురువారం|పేజీలు:6

www.epaper.navabhoomi.in

### ప్రాణాలకు ముప్పు ఏర్పడితే

# కేంద్ర ప్రభుత్వానిదే పూర్తి బాధ్యత

### సిపిఐ,ప్రజా,రైతు సంఘాలు

**పల్నాడు –నవభూమి:** జిల్లా నరసరావుపేట స్థానిక గాంధి పార్క్ ఎదురు ఎర్పాటు చేసిన దీక్ష శిబిరంలో సిపిఐ,ప్రజా,రైతు సంఘాలతో కలిసి కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా నిరసన దర్న నిర్వహించారు ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు మాట్లాడుతూ రైతులు పండించిన పంటలకు మద్దతు ధర చట్టం చేయాలని గత 50 రోజులుగా ఢిల్లీ నగరంలో ఆమరణ దీక్ష చేస్తున్న జగ్జీత్ సింగ్ దలేవాల్ ప్రాణాలకు ముప్పు ఏర్పడితే కేంద్ర ప్రభుత్వంమే పూర్తి బాధ్యత వహించాలని కేంద్రాన్ని హెచ్చరించారు. దలే వాల్ ఆమరణ దీక్ష పోరాటానికి మద్దతుగా పల్నాడు జిల్లా నరసరావుపేటలోని గాంధీ పార్క్ వద్ద మంగళవారం నాడు సంఘీభావ దీక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ , ప్రజా,రైతు సంఘాలతో కలసి పాల్గొన్న ముప్పాళ్ళ నాగేశ్వరావు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రైతులకు ఇచ్చిన హామీని అమలు చేయమని మాత్రమే పోరాటం జరుగుతుందని, దలేవాల్ ఆమరణ దీక్ష దేశంలోని రైతాంగం కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఆమరణ దీక్షకు పూనుకోవడం జరిగిందని, రైతులకు వ్రాతపూర్వకంగా ఇచ్చిన హామీని అమలు చేయమని ప్రధానమంత్రి నరేంద్ర మోడీని ప్రశ్నించడానికి వచ్చిన రైతాంగాన్ని పోలీసులతో లాఠీలతో ఉద్యమాన్ని అణచివేయడానికి చూస్తున్నారని దేశ రైతాంగం కన్నెర్ర చేస్తే మోడీ లాంటి నియంతలు కాలగర్భంలో కలిసిపోతారని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఎముకలు కోరికే చలిలో కూడా వెన్ను చూపకుండా 750 మంది పైగా రైతుల ప్రాణాలు పోయినా కూడా వెనుతిరగకుండా 13 నెలలపాటు జాతీయ రహదారులను దిగ్బంధం చేసి చారిత్రక వీరోచిత పోరాటం చేసి దేశ ప్రధాని చేత ప్రజలకు రైతాంగానికి క్షమాపణలు చెప్పించిన ఘనత రైతులకే దక్కుతుందని కొనియాడారు. దేశానికి నేను కాపలాదారునని చెప్పుకుంటున్న మాటల మాంత్రికుడు నరేంద్ర మోడీ రైతులతో పాటు దేశ ప్రజలను మోసం చేస్తూ నిజానికి అదాని,అంబానీ ఆస్తులకు కాపలకాస్తున్నారని విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కెవివి ప్రసాద్ మాట్లాడుతూ దేశంలోని ప్రభుత్వ రంగ పరిశ్రమలను సంస్థలను అడ్డగోలుగా కార్పొరేట్ కంపెనీలకు పెట్టుబడిదారులకు ప్రైవేట్ పరం చేస్తూ, దేశంలోని వ్యవసారంగాన్ని కూడా కార్పొరేట్లకు కట్టబెట్టాలని చూస్తున్న కుటిల యత్నాలను రైతాంగం తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన మూడు నల్ల చట్టాలను దేశ రైతాంగం చారిత్రాత్మకమైన పోరాటం ద్వారానే నిలువరించగలిగామని ఆయన తెలిపారు. రైతు పండించిన పంటకు మద్దతు ధర కూడా రైతు సంఘాల మద్దతు,పోరాటాలతో ప్రముఖ రైతు నాయకుడు జగ్జీత్ సింగ్ దలైవాల్ లాంటి వీరుల పోరాట ఫలితంగా రైతుల పంటకు చట్టబద్ధత సాధించి తీరుతామని అన్నారు. రైతాంగం చేస్తున్న పోరాటాలపై కేంద్ర ప్రభుత్వం అణిచివేత చర్యలను ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం తీవ్రంగా ఖండిస్తుందని, దలైవాల్ ప్రాణాలకు ముప్పు ఏర్పడితే కేంద్ర ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి ఉలవలపూడి రాము అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శి ఏ.మారుతి వరప్రసాద్, ప్రముఖ న్యాయవాది సీజే ప్రతాప్ సహాయ కార్యదర్సులు షేక్ హుస్సేన్, కాసా రాంబాబు, ప్రజానాట్యమండలి జాతీయ కార్యదర్శి షేక్ గని, సుబాబుల్ జామాయిల్ రైతు సంఘం రాష్ట్ర నాయకులు హనిమి రెడ్డి, సమైఖ్య ఆంధ్ర ప్రదేశ్ ముస్లిం జేఏసీ రాష్ట్ర కన్వీనర్ యస్.కె.జిలానీ మాలిక్,వినుకొండ సిపిఐ కార్యదర్శి బుదాల శ్రీనివాసరావు,చిలకలూరిపేట ఏరియా సీపీఐ ఇన్చార్జి కార్యదర్శి తాళ్లూరి బాబురావు,నరసరావుపేట సీపీఐ కార్యదర్శి సత్యనారాయణ రాజు,%ూ౯ఖీ% పల్నాడు జిల్లా కన్వీనర్ షేక్ సుభాని,%ూఅఎట% రాష్ట్ర ఉపాధ్యక్షులు యం.సుబ్బారావు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు యం.నాగేశ్వరరావు,సీపీఐ నాయకులు ఉప్పలపాటి రంగయ్య,అప్పరాజు పవన్,చిన్న జాన్ సైదా,శ్రీనివాసరెడ్డి, జక్రం తదితరులు పాల్గొని సంఘీవ భావం తెలియజేశారు.

### మేదరమెట్లలో ఘోర రోడ్డు ప్రమాదం..

# నలుగురికి తీవ్ర గాయాలు



**మేదరమెట్ల, జనవరి 15 నవభూమి** తెనాలికి చెందిన ఓద్దు. రవీంద్ర (22) పండుగ సందర్భంగా తన అమ్మగారి ఊరైన రావినూతల గ్రామం వచ్చారు. బుధవారం మధ్యాహ్నం తన తాత దేవరపల్లి. అంకయ్య (55) ను బైక్ పై ఎక్కించుకొని మేదరమెట్ల వస్తున్నారు. అదే సమయంలో స్థానికంగా ఉంటున్న ఒరిస్సా కు చెందిన ఇద్దరు వ్యక్తులు, మేదరమెట్ల నుండి దైవాలరావూరు అతి వేగంగా వెళుతూ, స్థానిక రేగుల కాలనీ వద్ద ఎదురు వస్తున్న రవీంద్ర బైకు ను బలంగా ఢీ కొట్టారు. ఘటనలో నలుగురికి తీవ్ర గాయాలైనాయి. వెంటనే స్పందించిన పోలీసులు క్షతగాత్రులను 108 వాహనం ద్వారా ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.



సంఘటన పై ఎస్ ఐ మహమ్మద్ రఫీ స్థానికులను విచారిస్తున్నారు.

### నిరుద్యోగం పెంచుతున్న

# మోడీ ప్రభుత్వం

- ఎఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ సుభాని
- 27న బాపట్ల జిల్లా ఎఐవైఎఫ్ మహాసభ జయప్రదం చేయండి
- ఎఐవైఎఫ్ బాపట్ల జిల్లా కన్వీనర్ బిజిలి బాబు

**బాపట్ల – నవభుమి :** మోడీ ప్రభుత్వం దేశంలో నిరుద్యోగ సమస్య పరిష్కరించడంలో ఘోరంగా విఫలం కావడంతో పాటు నిరుద్యోగం రికార్డ్ స్థాయిలో పెంచుతున్నారని,సమగ్ర యువజన విధానం ద్వారా నిరుద్యోగ సమస్య నిర్మూలించవచ్చని ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ సుభాని తెలిపారు. బాపట్ల జిల్లా సీపీఐ కార్యాలయంలో అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ 22వ రాష్ట్ర మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సుభాని మాట్లాడుతూ ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు భర్తీ చేస్తామన్న హామీని అమలు చేయకపోవడంతో దేశంలో నిరుద్యోగం రికార్డ్ స్థాయిలో రోజు రోజు పెరుగుతుందని,ప్రభుత్వ రంగ సంస్థలన్నీ మూసివేస్తూ ప్రైవేటీకరణ చేస్తున్న మోడీ ప్రభుత్వం వ్యతిరేకంగా యువత ఉద్యమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఉద్యోగాలు కల్పించండి అంటే నిరుద్యోగులపై లాఠీచార్జి చేస్తూ అక్రమ కేసులు బనాయించడం సిగ్గుచేటని, దేశ అభివృద్ధిలో యువతకు భాగస్వామ్యం కల్పించకుండా కార్పొరేట్ వ్యక్తులకు అప్పగించడం,దేశ సంపదంత కూడా ఆదానికి దోచిపెడుతున్నారని విమర్శించారు. లౌకిక రాజ్యం ద్వారానే బలహీన వర్గాలకు ఉపయోగం జరుగుతుందని,మోడీ రాజ్యాంగ మార్పు కోసం కుట్ర వేస్తూ,కేంద్ర హోంశాఖ మంత్రి భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పై అనిత వ్యాఖ్యలు చేయడం నిదర్శనం అన్నారు. ధనవంతుల సంపద పున పంపిణీ చేయాలి : ప్రభుత్వంతో రాయితీలు తీసుకొని కోట్లాది రూపాయలు ప్రజల సొమ్మును దోచుకుంటున్న ధనవంతుల సంపదను ప్రజలకు పంపిణీ చేయాలని నినాదంతో రాష్ట్రవ్యాప్తంగా ప్రచార నిర్వహిస్తామని తెలిపారు. మోడీ విధానాల ద్వారానే కార్పొరేట్లు రోజురోజుకి కోట్లాది రూపాయలు ఆదాయం పొందుతున్నారని విమర్శించారు. ధనవంతులకు బ్యాంకు రుణాలు రుణమాఫీ చేస్తూ ప్రజలపై భారం మోపడం సిగ్గుచేటు అని తెలిపారు. రాజధాని అమరావతి ఫ్రీ జోన్ చేయాలి : ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిని ఫ్రీ జోన్ చేసి అక్కడ భర్తీ చేసే ఉద్యోగాల్లో 26 జిల్లాల నిరుద్యోగులకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. కోట్లాది రూపాయలతో అమరావతి అభివృద్ధి చేస్తున్నారని,రాజధాని అన్ని ప్రాంతాల ప్రజలకు సంబంధించింది కాబట్టి అక్కడ భర్తీ చేసే ఉద్యోగాలు కూడా అందరికీ భాగస్వామ్యం ఉండాలని,గతంలో హైదరాబాద్ ఫ్రీ జోన్ కావడం ద్వారా రాష్ట్రవ్యాప్త నిరుద్యోగులకు లబ్ధి చేర్కూరిందని తెలిపారు. శ్రీకాకుళంలో 22వ రాష్ట్ర మహాసభలు :అఖిలభారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ 22 రాష్ట్ర మహాసభలో ఫిబ్రవరి 6 నుండి 9వ తేదీ వరకు శ్రీకాకుళం నగరం జరుగుతాయని తెలిపారు. ఈ నెల 27న ఎఐవైఎఫ్ బాపట్ల జిల్లా మహాసభ జయప్రదం చేయాలి : ఎఐవైఎఫ్ బాపట్ల జిల్లా కన్వీనర్ బిజిలి బాబు మాట్లాడుతూ ఎఐవైఎఫ్ బాపట్ల జిల్లా మహాసభ బాపట్ల నగరంలో ఈ నెల 27వ తేదీన నిర్వహిస్తున్నట్లు యువతి,యువకులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని బిజిలి బాబు కోరారు. ఈ కార్యక్రమంలోఎఐవైఎఫ్ బాపట్ల జిల్లా కన్వీనర్ బిజిలి బాబు,ఫణీంద్ర,సతీష్,రాకేష్,పూర్ణ తదితరులు పాల్గొన్నారు.



# సంక్రాంతి సంబరాల్లో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత

### వెంకటాపురంలో సాంప్రదాయం ఉట్టి పడేలా ముగ్గుల పోటీలు

### సొంత ఖర్చులతో మహిళలకు బహుమతులు

### మహిళలతో కలిసి పాదం కలిపిన ఎమ్మెల్యే సునీత





**అనంతపురం జనవరి 15 నవభూమి** రామగిరి మండలం వెంకటాపురంలో సంక్రాంతి సంబరాలు వైభవంగా జరిగాయి. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఈ వేడుకల్లో పాల్గొని సందడి చేశారు. సంక్రాంతి సందర్భంగా గ్రామంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. గ్రామంలోని మహిళలు అందమైన రంగవల్లులు వేశారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారికి ఎమ్మెల్యే సునీత తన సొంత ఖర్చులతో బహుమతులు అందజేశారు. మొదటి మూడు స్థానాల విజేతలకు 20నుంచి 15వేల విలువైన సెల్ ఫోన్లను, తర్వాతి మూడు స్థానాల విజేతలకు 2వేల నుంచి ఒక వెయ్యి రూపాయల నగదును బహుమతిగా అందజేశారు. అలాగే ముగ్గుల పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి స్టీల్ ప్లేట్స్ ను బహుమతిగా పంపిణీ చేశారు. మరోవైపు మద్య పానంతో పాటు ఇతర దుర్వ్యసనాల వల్ల జరిగే అనర్థాలను, వాటి వలన కుటుంబ సభ్యులకు కలిగే ఇబ్బందులను గ్రామస్థులకు ఆమె వివరించారు. గ్రామంలో మహిళలు సరదాగా నృత్యాలు చేయగా.. వారితో ఎమ్మెల్యే సునీత పాదం కలిపారు. ఈ ఉత్సవాలతో గ్రామంలో సందడి వాతావరణం నెలకొంది..

# దేశంలోనే సంప్రదాయ అతి పెద్ద పండుగ సంక్రాంతి



**దెందులూరు జనవరి 15 నవభూమి** కుటుంబ వ్యవస్థ బలహీనమవుతూ మానవ సంబంధాలు తగ్గిపోతున్న ఈ రోజుల్లో ప్రతి ఒక్కరూ కుటుంబ వ్యవస్థ బలోపేతానికి సంప్రదాయ పండుగల ను నిర్వహిస్తూ బంధాలు అనుబంధాలను మన పెద్దల నుంచి మనకిచ్చిన సంప్రదాయాలను గౌరవిస్తూ అందరం కలిసి మెలిసి చక్కగా జీవనం కొనసాగిస్తూ ముందుకు వెళ్లాలని సంక్రాంతి పండుగ అందరి జీవితాల్లో వెలిగి నింపాలని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పూజారి శ్రీనివాసరావు అన్నారు. దెందులూరు మండలం గాలాయగూడెం గ్రామపంచాయతీ పరిధిలో సంక్రాంతి సందర్భంగా చిన్నారులు ముగ్గులు చక్కగా వేసిన నేపథ్యంలో గ్రామ తెలుగు యువత అధ్యక్షులు దోరేపల్లి రమేష్ మరియు టిడిపి నేతలతో కలిసి గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పూజారి శ్రీనివాసరావు సంక్రాంతి సందర్భంగా ముగ్గులు చక్కగా వేసిన చిన్నారులకు నగదు బహుమతిని అందజేశారు

## నిరుద్యోగుల జీవితాల్లో

# వెలుగులు నింపుతున్న ఆర్డిటి సంస్థ

- గ్రామీణ నిరుద్యోగ యువకులకు మొదటి ప్రాధాన్యత
- 2008 నుంచి నిరుద్యోగులకు ప్రత్యేక శిక్షణలు
- వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించిన ఆర్డిటి
- కరువు ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తున్న ఆర్‌డిటి సంస్థ














**అనంతపురం జనవరి 15 నవభూమి** దేశం అభివృద్ధి చెందాలంటే యువత పాత్ర ఎంతో ముఖ్యమైనది. దేశంలో నేడు యువకులు జనాభా అత్యధికంగా ఉన్నప్పటికీ ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా అనంతపురం జిల్లా అంటే కరువు జిల్లా. దేశంలో అత్యల్ప వర్షపాతం నమోదు అయ్యే జిల్లా లో అనంతపూర్ జిల్లాకు రెండవ స్థానం దక్కింది. రాజస్థాన్ రాష్ట్రంలోని జై సల్మేర్ తర్వాత అత్యల్ప వర్షపాతం నమోదయ్యే జిల్లాగా అనంతపురం జిల్లా పేరు గాంచింది. అయితే అనంతపూర్ , శ్రీ సత్య సాయి జిల్లాలో యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక కర్ణాటక, తమిళనాడు, హైదరాబాద్ లాంటి ప్రాంతాలకు వలస వెళుతున్నారు. దాదాపు రెండు లక్షల మంది యువకులు ఇతర ప్రాంతాలకు వలస వెళ్లి ప్రైవేటు కంపెనీలో పనిచేస్తూ వచ్చిన ఆదాయంతో తమ కుటుంబాలను పోషించుకునే పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో ఆర్డిటి సంస్థ నిరుద్యోగులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే సంకల్పంతో 2008 సంవత్సరంలో ఆర్డిటి సంస్థ వ్యవస్థాపకులు విన్సెంట్ ఫెర్రర్, ఆర్డిటి డైరెక్టర్ మా0చో ఫెర్రర్ ఏ ఎఫ్ ఎకాలజీ సెంటర్ ను కళ్యాణ్ దుర్గం పట్టణంలో ఏర్పాటుచేసి నిరుద్యోగులకు టెక్నికల్ రంగంపై ప్రత్యేక శిక్షణ ఇచ్చి వారికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారు. అనంతపూర్ జిల్లాలో ఆర్డిటి సంస్థ ను 1969 లో డాక్టర్ ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ అనంతపురం జిల్లాను కరువు రహిత ప్రాంతంగా తీర్చిదిద్దడానికి ఎంతో కృషి చేశారు. ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ 2009 సంవత్సరంలో జూన్ 19వ తేదీన దివికేగారు. ఈ నేపథ్యంలో ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ తనయుడు ఆర్డిటి సంస్థ డైరెక్టర్ మా %శీ% చో ఫెర్రర్ ఆ బాధ్యతలను బుజ స్కందాల పై వేసుకొని ఆర్డిటి సంస్థ వివిధ ప్రాంతాల్లో విస్తరించడంలో ఆర్డిటి సమస్త డైరెక్టర్ మంచో ఫెర్రర్ ఎంతో కృషి చేస్తున్నారని చెప్పవచ్చు.అనంతపురం జిల్లాలోని కాకుండా తెలుగు రాష్ట్రాల్లో 8 జిల్లాల్లో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేస్తూ ముందుకు వెళ్తున్నారు. విద్య వైద్యం తోపాటు నిరుద్యోగులకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే సంకల్పంతో కళ్యాణ దుర్గం లో నిరుద్యోగ యువతకు ప్రత్యేక శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. అనంతపురం , శ్రీ సత్యసాయి జిల్లాల్లో ని 63 మండలాల్లో 5000 మంది యువకులకు డ్రైవింగ్, ఎలక్ట్రీషియన్ వర్క్, ద్విచక్ర వాహనాల రిపేరి, సెల్ ఫోన్ రిపేరీ తదితర రంగాలలో నైపుణ్యత సాధించిన వారికి ఉద్యోగ ,ఉపాధి అవకాశాలు కల్పిస్తూ నిరుద్యోగ యువకుల్లో వెలుగులు నింపడానికి ఆర్డిటి సంస్థ ఎంతో ప్రయత్నం చేస్తోంది. అందులో భాగంగా అనంతపూర్ జిల్లాలో ఒక ఏడాది వర్షాలు బాగా కురిస్తే మూడు సంవత్సరాలు పాటు వర్షాలు పడక ప్రజలు రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా అనంతపురం ఉమ్మడి జిల్లాలో వ్యవసాయం మీద ఆధారపడి ఎక్కువ శాతం మంది ప్రజలు జీవిస్తున్నారు. అయితే జిల్లాలో అతివృష్టి ,అనావృష్టి కారణంగా సాగుచేసిన పంటలు పండక రైతులు అప్పుల ఊబిలోకి చిక్కుకు పోతున్నారు. ఒక ఏడాది పంట పండితే మూడు సంవత్సరాలు పంటలు పండక గిట్టుబాటు ధర లేక రైతులు చేసిన అప్పులను తీర్చలేక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాల్లో జీవించే రైతులు విద్యార్థులను చదివించలేక ఆర్థిక ఇబ్బందుల వల్ల వారి పిల్లలు తమ చదువులను అర్థాంతరంగా నిలిపి వేస్తున్నారు. ఉన్నత చదువులు చదవలేక గ్రామాల్లో వ్యవసాయం చేయలేక యువకులు నిరుద్యోగులుగా మారుతున్న సమయంలో ఆర్డిటి సంస్థ డ్రైవింగ్ శిక్షణ ఇవ్వడం వల్ల 3000 మంది యువకులు కర్ణాటక రాష్ట్రంలోని బెంగళూరు నగరానికి వెళ్లి వివిధ కంపెనీల్లో ఉన్న కార్లకు డ్రైవింగ్ జాబ్ చేస్తూ అత్యధికంగా వేతనాన్ని పొంది తమ కుటుంబాలను పోషిస్తున్నారు. కొంతమంది శిక్షణ పొందిన డ్రైవర్లు ఆర్డిటి సంస్థ సహకారంతో శిక్షణ ఇచ్చిన అనంతరం ధ్రువ పత్రం ఇవ్వడం వల్ల గ్రామాల్లోని వివిధ బ్యాంకుల్లో ఒక్కొక్కరికి లక్ష రూపాయలు రుణాన్ని ఇవ్వడంతో వారు సొంతంగా ఆటోలు, కార్లు, ట్రాక్టర్లు కొనుగోలు చేసి గ్రామాల్లోనే వాహనాలకు డ్రైవింగ్ చేసుకుంటూ వచ్చిన ఆదాయంతో తమ కుటుంబాలను పోషిస్తున్నారు. అలాగే డ్రైవింగ్ లైసెన్సు తీసుకున్న యువకులు ప్రభుత్వం ఏర్పాటుచేసిన 104,108, తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ తదితర వాహనాలకు డ్రైవింగ్ చేస్తూ ప్రతినెలా వేతనం తీసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. పట్టణాల్లోని, గ్రామాల్లోని ఎలక్ట్రీషియన్ వర్క్ కు సంబంధించి 900 మందికి ట్రైనింగ్ ఇస్తే అందులో గ్రామీణ ప్రాంతానికి చెందిన 640 మంది యువకులు గ్రామీణ ప్రాంతాల్లో ఎలక్ట్రీషియన్ వైరింగ్ పనులు చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని నిరుద్యోగ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో ఆర్డిటి సంస్థ ముందంజలో ఉందని చెప్పవచ్చు. దాదాపు 17 సంవత్సరాల నుంచి గ్రామీణ ప్రాంతాల్లోని వేలాది మంది యువకులకు ఆర్డిటి సంస్థ, అనుబంధ సంస్థ అయిన ఏ ఎఫ్ ఎకాలజీ సెంటర్ ద్వారా శిక్షణ ఇచ్చి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తూ నిరుద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపుతున్నారు. అలాగే శిక్షణ పొందే నిరుద్యోగులకు శిక్షణ

సమయంలో ఉచిత భోజన [illegible] ఆర్డిటి

సంస్థ కల్పిస్తోంది. అలాగే యువతులు కు టైలరింగ్, చీరలను ప్రత్యేక డిజైన్ చేయడం, తదితర రంగాల్లో నైపుణ్యత శిక్షణలు ఇస్తూ మహిళలు ఆర్థికంగా అభివృద్ధి కావడానికి ఆర్డిటి సంస్థ ఎంతో కృషి చేస్తోందనిచెప్పవచ్చు. ఇలా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేయడంతో పాటు, పేదవారికి గృహాలు. నిర్మించడం, గ్రామాల్లో చెక్ డ్యాం లు,పాఠశాలలు, ఆస్పత్రులు ఏర్పాటుచేసి ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతున్న ఏకైక సంస్థ ఆర్డిటి సంస్థ అని పలువురు చర్చించుకుంటున్నారు.



## ఎమ్మెల్యేపై అసత్య ప్రచారాలు

# చాలా బాధాకరం

- 60 వేల టీడీపి సభ్యత్వాలు చేయడంలో కృషిచేసిన నాయకులు కార్యకర్తలకు అభినందనలు
- దేశాయి నెట్వర్క్ అధినేత,టీడీపి మండల నాయకులు గురురాజు దేశాయ్




**ఎమ్మిగనూరు, జనవరి 15 నవభూమి:** ఎమ్మిగనూరు పరిధిలోని నందవరం మండల కేంద్రంలో దేశాయి నెట్వర్క్ కార్యాలయంలో దేశాయి నెట్వర్క్ అధినేత,టిడిపి మండల నాయకులు గురురాజ్ దేశాయ్ పత్రిక ప్రకటనలో , ముందుగా ఎమ్మిగనూరు నియోజకవర్గ ప్రజలకు శ్రీ నీలకంటేశ్వర స్వామి జాతర మరియు సంక్రాంతి శుభాకంక్షాలు తెలియజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఎమ్మిగనూరు శాసనసభ సభ్యులు బీవీ జయనాగేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ సభ్యత్వం నియోజకవర్గంలోనే అత్యధికంగా 60 వేల పైచి సభ్యత్వాలు చేయడంలో ఎనలేని కృషి చేసిన నాయకులు, కార్యకర్తలకు అభినందనలు తెలిపారు.అయితే కొంతమంది టిడిపి పార్టిలో పనికట్టుకుని స్థానిక ఎమ్మెల్యే విలువ ఇవ్వలేదంటూ పలు పత్రికలలో అసత్య ప్రచారాలు చెయ్యడం చాలా బాధాకరం.ఇలాంటి వ్యక్తిగత ఎజండాలు పెట్టుకుని పార్టిలో ఉంటూ పార్టి ప్రతిష్టలను,ఆ ప్రతిష్ట పాలు చెయ్యాలని చూడడం ప్రజలు నవ్వుకొంటున్నారు.ఇలాంటి స్వార్థపరులు ఇక్కడ ఒక్క విషయం అలోచించాలి తెలుగుదేశం పార్టి అంటే ఒక కుటుంబం లాంటిది.ఎవరయితే నిస్వార్థంగా పార్టికి సేవలందిస్తారో వారికే అదిష్టానం పట్టం కడుతోంది అలాగే ఇక్కడ సీనియర్లు, జూనియర్లు అనే తేడాలు ఉండవని తెదేపా పార్టీకి అందరూ సమానమేనని తెలుసుకోవాలి.ఎమ్మెల్యే గా గెలిచిన తరువాత కనీసం సంవత్సరం కూడ అవ్వలేదు ఎమ్మిగనూరు నియొజకవర్గాన్ని అభివృద్ధి వైపు నడిపించడానికి చేస్తున్న కృషికి ప్రజలు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. బి.వి ఎమ్మెల్యే కాక మునుపు కొంత ఎక్కువగా అందుబాటులో ఉండటం సహజం కానీ,ప్రజాప్రతినిధి అయిన తరువాత మన ఎమ్మెల్యేకి ఎన్నో భాద్యతలు ఉంటాయి. నియోజకవర్గం మొత్తం మీద ఎంతోమంది వాళ్ళ సమస్యలతో మన ఎమ్మెల్యేని కలవడానికి వస్తుంటారు.కాబట్టి పరిస్థితిని అర్థం చేసుకోకుండా నాకు విలువ ఇవ్వడంలేదు నన్ను పట్టించుకొలేదు అని తప్పుడు ప్రచారాలు చెయ్యడం దురదృష్టకరం. చేతనయితే మనం కూడా మన ఎమ్మెల్యే కు,మన నియోజకవర్గ అభివృద్ధికి చేస్తున్న కృషికి ప్రోత్సాహం ఇవ్వాలి, కానీ అలాకాకుండా కొంతమంది తమ స్వార్థ రాజకీయాలను అడ్డంపెట్టుకొని ఎమ్మెల్యే మీద బురదజల్లాలని చూస్తూంటే సహించబోమని మండిపడ్డారు .అలాగే రాబోయే జడ్పీటీసీ,ఎంపీటీసీ మరియు స్థానిక ఎన్నికలలో కూడ నందవరం మండలంలో నాయకులు, కార్యకర్తలు అందరూ కలసికట్టుగా తెలుగుదేశం పార్టీకి బ్రహ్మాండమైన మెజారిటీ తీసుకొస్తామని, ఈ సందర్భంగా తెలిపారు .ఎమ్మెల్యే బీవీ ప్రజలకు,నాయకులకు మరియు కార్యకర్తలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉన్నారు, మాకందరికి ఎలాంటి ఇబ్బందులు లేవని ఈ పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు.స్వార్థరాజకీయాలు చేస్తున్న వారికి తెలుగుదేశం పార్టీలో మనుగడ కష్టమని,మన నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడంలో తండ్రికి తగ్గ తనయుడుగా ప్రజాదరణ పొందుతున్న ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డికి మేముసైతం ఆయనతోపాటు నడవాలి కాని ప్రజలు మీకు తొందరలోనే బుద్ధిచెబుతారని అసత్య ప్రచారాలు చేసే వారిపై నందవరం మండల తెదేపా నాయకులు గురురాజ్ దేశాయ్ మండిపడ్డారు.

## సంక్రాంతి పండుగ సందర్భంగా అన్నదానం





**నెల్లూరు,జనవరి 15, నవభూమి::**నెల్లూరు నగరంలోని మూలపేట ప్రాంతంలో రాజా గారి వీధిలో వెలసి ఉన్న శ్రీశ్రీశ్రీ మహాలక్ష్మ అమ్మ వారి దేవస్థానంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి.. భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.గువ్వాలి దయాకర్ రెడ్డి జ్ఞాపకార్థంగా ఆయన కుమారుడు అద్భుత శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో సుమారు 500 మందికి అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అద్భుత శేఖర్ రెడ్డి మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా నెల్లూరు నగరంలోని మూలపేట ప్రాంతంలో రాజా వీధిలో వెలసి ఉన్న శ్రీశ్రీశ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం దగ్గర గువ్వలి దయాకర్ రెడ్డి తన తండ్రి జ్ఞాపకార్థంగా ప్రతి సంవత్సరం అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలియజేశారు. అందులో భాగంగా ఈ సంవత్సరం సుమారు 500 మందికి అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. నిరుపేద మహిళలకు సుమారు 50 మందికి చీరలు పంపిణీ చేశామన్నారు.ఈ అన్నదానం కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇందూరి శ్రీనివాసులు రెడ్డి అల్లంపాటి జనార్దన్ రెడ్డి,వీరస్వామి,సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## కుంభమేళా భారతీయ సంస్కృతికి ప్రతీక,కాంగ్రెస్ నేత వ్యాఖ్యలు బాధాకరం


### బీజేపీ జిల్లా కార్యదర్శి చిలకా ప్రవీణ్ కుమార్



**నెల్లూరు,జనవరి15,నవభూమి::** కుంభమేళా భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక,ఇది పాప క్షయానికి మాత్రమే కాదు, ఆధ్యాత్మికతను పెంపొందించే మహా సంగమం ప్రజల విశ్వాసాలపై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం హిందూ సమాజాన్ని కించపరచడమే కాకుండా, వారి మనోభావాలను దెబ్బతీశారని, కాంగ్రెస్ నేత ఉదిత్ రాజ్ చేసిన వ్యాఖ్యల సరైనవి కావని,కుంభమేళా వంటి పవిత్రమైన హిందూ ధార్మిక వేడుకలపై చేసిన వ్యాఖ్యలు బాధాకరమని బిజేపీ జిల్లా కార్యదర్శి చిలకా ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుంభమేళా భారతదేశంలో అత్యంత ప్రాచీనమైన, ప్రతిష్టాత్మకమైన పండుగలో ప్రతి 12 సంవత్సరాలకు ఒకసారి ప్రయాగ్ రాజ్,హారిద్వార్, ఉజ్జయిని,నాసిక్‌లలో నిర్వహించబడుతుందన్నారు.భక్తులు పవిత్ర నదుల్లో స్నానం చేయడం ద్వారా పాప విముక్తి, మోక్షాన్ని పొందుతారని భక్తులు నమ్ముతారని తెలిపారు.ఈ పండుగ యునెస్కో ప్రపంచ వారసత్వ జాబితాలో స్థానం పొందింది అని, ప్రపంచంలోని అతిపెద్ద మతపరమైన సమావేశంగా ప్రసిద్ధి చెందిన కుంభమేళాకు కోట్లలాది భక్తులు హాజరవుతారన్నారు. మతపరమైన అంశాలను రాజకీయ లబ్ధి కోసం ఉపయోగించడం కాంగ్రెస్ పార్టీకి అలవాటుగా మారిందనీ,భారతీయ జనతా పార్టీ ప్రజల ఆధ్యాత్మిక భావాలను గౌరవిస్తూ,వారి విశ్వాసాల పరిరక్షణకు కట్టుబడి ఉంటుంది అని స్పష్టం చేశారు.

## దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని సంక్రాంతి శుభాకాంక్షలు

- తెలిపిన సాబర్ పంపులు మోటర్లు కేబుల్స్ డీలర్.సుజాత ఇంజనీరింగ్ వర్క్ అధినేత బాదంపూడి రమేష్ బాబు






బాదంపూడి రమేష్ బాబు సంక్రాంతి సందర్భంగా దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ కు అందజేసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు .ఈ సందర్భంగా సుజాత ఇంజనీరింగ్ వర్క్ అధినేత బాదంపూడి రమేష్ బాబు దెందులూరు నియోజకవర్గం తో పాటు ఏలూరు జిల్లా వ్యాప్తంగా ఉన్న రైతులందరికీ మోటర్ల మెకానికులకు లూబీ మరియు సాబర్ పంపు మోటార్ కేబుల్ ఖాతాదారులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు




**దెందులూరు జనవరి 15 నవభూమి** దేశానికి రైతే వెన్నుముక్క అని అలాంటి రైతు అభివృద్ధి సంక్షేమానికి బలోపేతానికి వ్యవసాయ అభివృద్ధికి నాణ్యమైన క్వాలిటీతో మంచి సర్వీస్ ను అందిస్తూ రైతుల మన్నలను పొందుతున్న సాబర్ పంపులు మోటర్లు కేబుల్స్ సరఫరా డీలర్ మరియు లూబీ మోటార్స్ డీలర్. బాదంపూడి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బాదంపూడి రమేష్ బాబు అందిస్తున్న సేవలు రైతులు ప్రజలు మరువలేనని మంచి విషయాలు చేస్తున్నారని దెందులూరు శాసనసభ్యులు చింతామనేని ప్రభాకర్ అన్నారు. సంక్రాంతి సందర్భంగా దెందులూరు మండలం మేదినరావుపాలెం గ్రామానికి చెందిన సుజాత ఇంజనీరింగ్ వర్క్స్ అధినేత సాబర్ పంపు మోటార్ కేబుల్స్ డీలర్

## చింతమనేని నాయకత్వంలో

# దెందులూరు అభివృద్ధి పథంలోకి



**దెందులూరు జనవరి 15 నవభూమి** టిడిపి కూటమి ప్రభుత్వం అన్ని రకాల ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం పనిచేస్తుందని దెందులూరు శాసనసభ్యులు చింతామనేని ప్రభాకర్ సైతం రాష్ట్రంలోనే దెందులూరు నియోజకవర్గం అభివృద్ధితోపాటు అన్ని రంగాల్లో ముందుకు దూసుకుపోయి రాష్ట్రంలోనే దెందులూరు నియోజకవర్గాన్ని నెంబర్ వన్ స్థానంలో నిలబెట్టేందుకు విశేషమైన కృషి చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ నాయకులు. దోసపాడు గ్రామ ప్రముఖులు రాము ఆటోమొబైల్స్ మరియు ఆయిల్ మరియు జెసిబి మిషన్ ల సరఫరా అధినేత బొల్లె రాము అన్నారు. సంక్రాంతి సందర్భంగా ప్రతి ఒక్కరి జీవితాల్లో మంచి జరగాలని కుటుంబ సభ్యులందరితో కలిసి ప్రతి ఒక్కరు సంతోషంగా గడపాలని తెలుగుదేశం పార్టీ జనసేన భాజపా నాయకులు, కార్యకర్తలకు ఏలూరు దెందులూరు నియోజకవర్గం ప్రజలందరికి బొల్లె రాము సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు

# గుండుగోలనులో 70 వసంతాల మావుళ్ళపల్లి కుటుంబం



**దెందులూరు జనవరి 15 నవభూమి** మానవ కుటుంబ వ్యవస్థ. వివాహ వ్యవస్థ కుటుంబ బంధాలు. కనుమరుగవుతున్న తరుణంలో నేటి తరానికి ఆదర్శ కుటుంబ వ్యవస్థగా ఏలూరు జిల్లా గుండుగొలను గ్రామంలో రాజకీయ వ్యాపార ఉన్నత ఉద్యోగ నేపథ్యం కలిగిన గుండుగొలను గ్రామ ప్రముఖులు మామిళ్ళపల్లి కాళీ బాబు కుటుంబం పదిలంగా70 ఏళ్లనుంచి కుటుంబ అనుబంధ బాంధవ్యాలను కొనసాగిస్తున్నారు. భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తున్నారు. ఈ కుటుంబంలో సభ్యులంతా ఏ ప్రాంతంలో ఉన్న ప్రతి ఏట విధిగా సంక్రాంతి రోజున గుండుగోలను లోని. మావుళ్ళపల్లి కాళీ బాబు నివాసానికి చేరుకుంటారు. భోగి సంక్రాంతి కనుమ మూడు రోజులు కుటుంబ సభ్యులతో సంతోషంగా గడిపి సంక్రాంతి పూర్తి అయిన తరువాత ఎవరి గమ్యస్థానానికి వారు చేరుకుంటారు. ఈ సందర్భంగా మామిళ్ళపల్లి కాళీ బాబు మాట్లాడుతూ సంస్కృతి సాంప్రదాయాలు కుటుంబ బాంధవ్యాలు 70 ఏళ్లుగా తమ పూర్వీకులు తమకు అందించిన వరమని 30 సంవత్సరాలుగా తామంతా ఈ విధానాన్ని పాటిస్తున్నామని ఇది తమకంతో సంతోషంగా ఉందని అన్నారు. రోజు బిజీబిజీగా గడిపే ఈరోజుల్లో దేశంలో ఎక్కడెక్కడో సెటిలై ఉన్న వారందరూ సంక్రాంతి మూడు రోజులు ఒకే చోట కలిసి ఆనందంగా సంక్రాంతిని జరుపుకోవడం జీవితంలో మధుర అనుభూతి అని కాళీ బాబు అన్నారు


# డాకు మహారాజ్ సినీ డైరెక్టర్ బాబిని కలిసిన మాల సేన జిల్లా కార్యదర్శి గంటా పండు



**దెందులూరు జనవరి 15 నవభూమి** సినీమా చరిత్రలో అద్భుతాలు సృష్టిస్తూ ప్రజల మనల్ని పొందుతూ సంక్రాంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రముఖ సినీ హీరో నందమూరి బాలకృష్ణ నటించిన డాకు మహారాజ్ సినిమా సూపర్ హిట్ అవడంతో పాటు డైరెక్టర్ బాబి అద్భుతంగా సినిమాను తెరకెక్కించారని దెందులూరు మండలం కొత్తగూడెం పంచాయతీ కొమురేపల్లి గ్రామానికి చెందిన మాల సేన సంఘం జిల్లా కార్యదర్శి గంటా పండు అన్నారు. బాలకృష్ణ నటించిన డాకు మహారాజ్ టిక్ టాక్ నడుస్తున్న నేపథ్యంలో సినిమా డైరెక్టర్ బాబిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. సంక్రాంతి సందర్భంగా ప్రేక్షకులకు మంచి సినిమాను అందించారని బాబిని గంట పండు అభినందించారు

# ముగిసిన ధనుర్మాస వేడుకలు

**మాడుగుల జనవరి 15 నవభూమి** : గత నెల రోజులుగా నిర్వహిస్తున్న ధనుర్మాస వేడుకలు కనుమ పండుగ తో ముగిశాయి.గత నెల 14 న ప్రారంభమైన ఈ ధనుర్మాస వేడుకలు నెల రోజులు గ్రామం లో వివిధ దేవాలయాల దేవతామూర్తులను ప్రతి రోజు భక్తుల దర్శనం చేసుకోవటానికి దేవత మూర్తులను ఊరేగించేవారు.ఈ ధనుర్మాసం నెల రోజులు ముక్కోటి దేవతలు భూమిపై సంచరిస్తారనడానికి నిదర్శనంగా నెల రోజులు ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తారు.అలాగే ప్రతి రోజూ తెల్లవారు జామున పురవీధుల్లో పిల్లలు, మహిళలు తదితరులు కలిసి మేలుకొలుపు కార్యక్రమం నిర్వహించేవారు.కనుమ పండుగ సందర్భంగా స్వామి వార్లను ప్రత్యేక వాహనాల్లో ఊరేగించారు.



## గాలాయి గూడెం శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లిని

# దర్శించుకున్న పలువురు భక్తులు

◆ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లికి సంక్రాంతి సందర్భంగా గ్రామస్తులు ప్రత్యేక పూజలు

**దెందులూరు జనవరి 15 నవభూమి** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అతి ఎక్కువ రోజులు జరిగే ఉత్సవాలలో పేరుపొందిన ఏలూరు జిల్లాలోనే ప్రసిద్ధిగాంచిన కోరిన కోరికలు తీర్చే కల్పవల్లిగా సంతాన లక్ష్మిగా చల్లని తల్లిగా గ్రామ దేవతగా పేరు పొందుతూ రాష్ట్రస్థాయిలో సుప్రసిద్ధ గాంచిన ఏలూరు జిల్లా దెందులూరు మండలం గాలాయిగూడెం గ్రామంలోని గ్రామదేవత శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి ఉత్సవాలను అంగరంగ వైభవంగా కనుల పండుగ నిర్వహించేందుకు ఉత్సవాలు విజయవంతం చేసేందుకు గ్రామ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయి. సంక్రాంతి సందర్భంగా శ్రీ గాలాయి గూడెం అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి ఆలయ కమిటీ మరియు ఉత్సవ కమిటీ వేద పండితుల ఆధ్వర్యంలో అమ్మవారికి సంక్రాంతి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ అమ్మవారి ఉత్సవ సుమూహోర్తాన్ని ఫిబ్రవరి 4వ తేదీన నిర్ణయించడం జరిగిందని గాలాయగూడెం శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ ఉత్సవాల నిర్వహణ కమిటీ సభ్యులు .దెందులూరు మండలం గాలాయగూడెం గ్రామములో వెలసిన శ్రీ అచ్చుమ్మ పేరంటాలు తల్లి 68వ వార్షికోత్సవం శ్రీ అచ్చుమ్మ పేరంటాల తల్లి ఉత్సవములు ది 04-02-2025నుండి 12-02-2025 వరకు జరుగుతాయని 13-02-2025 తేదీని వేలాదిమందికి మహా అన్న సమాధాన కార్యక్రమం కలదు అని ఉత్సవ కమిటీ వారు తెలియజేశారు. భక్తులు ఎంతమంది వచ్చినా ఇబ్బంది లేకుండా ఇప్పటికే పూర్వ స్టేజిని పురం నిర్మాణం చేయడం జరిగిందని కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గాలాయగూడెం గ్రామ శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి ఉత్సవ మరియు ఆలయ



కమిటీ సభ్యులు అమ్మవారిని దర్శించుకున్నారు

# ఫుట్బాల్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన

## ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డి





**ఎమ్మిగనూరు, జనవరి 15 నవభూమి:** శ్రీ నీలకంఠేశ్వర స్వామి జాతర సందర్భంగా మాజీ మంత్రి బీవీ. మోహన్ రెడ్డి స్మారక అంతర్ రాష్ట్ర ఫుట్బాల్ టోర్నమెంట్ ను ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి,చేతుల మీదుగా అట్టహాసంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ డాక్టర్ బీవీ జయనా బుగేశ్వర్ రెడ్డి కుటుంబం క్రీడాకారులకు ఎల్లప్పుడూ ప్రోత్సాహం ఉంటుందన్నారు. రాష్ట్రం కాకుండా దేశం నలుమూలల నుండి ఎమ్మిగనూరు జాతర సందర్భంగా జరిగే క్రీడల్లో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ఎమ్మిగనూరు క్రీడాకారులు మట్టిలో మాణిక్యాలు చాలా మంది ఉన్నారని, రాబోయే రోజుల్లో వారందరికీ ప్రోత్సాహం అందిస్తామన్నారు. నా తండ్రి మాజీ మంత్రి బీవీ మోహన్ రెడ్డి ఎంతో ముందు చూపుతో ఇండోర్ స్టేడియం ను కట్టారని గుర్తు చేశారు. ఎమ్మిగనూరులో అనుభవం ఉన్న కోచ్ లు ఉన్నారని వారికి మున్సిపాలిటీ నుంచి ఇండోర్ స్టేడియం కు లైనప్ చేస్తామని హామీ ఇచ్చారు. రాబోయే రోజుల్లో ఎమ్మిగనూరు ఫుట్బాల్ క్రీడను స్వర్ణయోగం తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్లు వాల్మీకి రామకృష్ణ నాయుడు, కామర్తి మహేష్, ధర్మపురం గోపాల్, గట్టు అల్తాఫ్, తిమ్మాపురం వెంకటేష్, ముల్లా జహీర్, దామా నరసింహులు, యూకే వీరేంద్ర, ఇషాక్, రంగస్వామి నాయుడు, బుడిగె నాగరాజు, అంబేద్కర్, జిలాన్, మన్సూర్ భాష, మసీదుపురం రఘు, క్రీడాకారులు, టీడీపీ నాయకులు, పార్టీ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఉరుకుంద ఈరన్న స్వామివారి శాశ్వత అన్నదానానికి లక్ష విరాళం

**కౌతాళం, జనవరి15 నవభూమి:** ప్రసిద్ధ పుణ్య క్షేత్రమైన మండలంలోని శ్రీ నరసింహ (ఉరుకుంద ఈరన్న స్వామి) స్వామి దేవస్థాన శాశ్వత అన్నదానం కోసం పెద్దవడుగుర్ ( అనంతపురం జిల్లా ) కుచెందిన టి.బసవరాజు వారి కుటుంబ సభ్యులు మంగళవారం రూ.లక్ష విరాళంగా అందజేశారు. విరాళాన్ని కార్యాలయంలో ఆన్ లైన్ ద్వారా చెల్లించారు. అధికారులు దాతలకు శ్రీ స్వామి దర్శనం, స్వామివారి శేష వస్త్రాము, లడ్డూ ప్రసాదాలు,ఆశీర్వాదాలు కల్పించి,బాండు పేపర్, పూలమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా దాతలు, భక్తులు మాట్లాడుతూ మున్ముందు కూడా స్వామివారి ఆలయ అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీనియర్ విజయ్ కుమార్, దేవస్థాన ముఖ్య అర్చకులు రమేష్ స్వామి, ఆర్చకలు మహంతేష్ స్వామి, దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.



# ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ యాదవ్‌కు సంక్రాంతి శుభాకాంక్షలు


**తెలిపిన జిల్లా యాదవ సంఘం అధ్యక్షులు ముమ్మడి చింతయ్య. సక్కు కుమారి దంపతులు**





**దెందులూరు జనవరి 15 నవభూమి** పండుగలకు తెలుగింటి గొప్పతనానికి సంప్రదాయ పండుగ సంక్రాంతి అని సంక్రాంతి పండుగ అందరి జీవితాల్లో మంచి జరగాలని ఏలూరు పార్లమెంట్ సభ్యులు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ యాదవ్ అన్నారు. సంక్రాంతి సందర్భంగా దెందులూరు మండలం చల్ల చింతలపూడి గ్రామానికి చెందిన ప్రముఖులు జిల్లా యాదవ సంఘం అధ్యక్షులు మరియు వారి సతీమణి సౌత్ సెంట్రల్ రైల్వే విజయవాడ డివిజన్ బోర్డు మెంబర్. దెందులూరు మాజీ జడ్పిటిసి ముమ్మడి సక్కు కుమారి దంపతులు సంక్రాంతి సందర్భంగా ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ యాదవ్ కు బొక్కేను అందజేసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

# కొబ్బరి పామాయిల్ తోటల్లో తెల్ల దోమ రాకుండా రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి





**దెందులూరు జనవరి 15 నవభూమి** కొబ్బరి .పామాయిల్ తోటల్లో వచ్చే తెల్ల దోమల వల్ల రైతుల నష్టపోకుండా ప్రతి రైతు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని దెందులూరు నియోజకవర్గం ఏలూరు రూరల్. మరియు కైకలూరు మండల ఉద్యానవన శాఖ అధికారి బి కరణ్ అన్నారు. ఈ వ్యాధి చోకడం వల్ల ఆకుల్లోని రసాన్ని పూర్తిగా పీల్చి ఆకులు అడుగు బాగాన వల ఆకారంలో గుడ్లను పెట్టి తెల్లగా మచ్చలు అనంతరం నల్లగా రంగు పడి వేసినట్లు వస్తాయని అన్నారు. వాడికి సంబంధించి ఉద్యానవన శాఖ అధికారులు సిబ్బంది గ్రామ సచివాలయాల్లో అందుబాటులో ఉంటారని ఎవరికైనా పామాయిల్. కొబ్బరి ఇలాంటి పంటల్లో సమస్య ఉంటే ఉద్యానవన శాఖ అధికారులు సంప్రదించి మందులు పిచ్చికారి చేయాలన్నారు. రైతులు ఉద్యానవన పంటలకు సంబంధించి యాజమాన్య పద్ధతులు పాటిస్తూ ఎప్పటికప్పుడు పంటలను పరిశీలిస్తూ ఏమాత్రం తేడా వచ్చినా ఉద్యానవన శాఖ అధికారి దృష్టికి తీసుకువెళ్లి పంటలను కాపాడుకోవాలని ప్రభుత్వం రైతులను ఆదుకునేందుకు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తుందని ఉద్యానవని శాఖ అధికారి కరణ్ అన్నారు

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో

# మహిళలకు ముగ్గుల పోటీలు

◆ ముగ్గుల పోటీల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న బయ్యా వెంకట రవి కుమార్

**నెల్లూరు,జనవరి 14,నవభూమి::** సంక్రాంతి పండుగ సందర్భంగా వాసవి క్లబ్ నెల్లూరు సిటీ ఆధ్వర్యంలో నెల్లూరు నగరంలోని నవాబుపేట ప్రాంతంలో మహిళలకు ముగ్గుల పోటీలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శుభమస్తు షాపింగ్ మాల్ అధినేత బయ్యా వెంకట రవికుమార్,ప్రోగ్రాం చైర్ పర్సన్ చాలువాది వెంకటేశ్వర్లులు పాల్గొని.. వాసవి క్లబ్ నెల్లూరు సిటీ సభ్యులతో కలిసి ముగ్గుల పోటీల్లో గెలుపు పొందిన వారికి చీరలు బహుమతులను అందజేశారు.ఈ సందర్భంగా శుభమస్తు షాపింగ్ మాల్ అధినేత బయ్యా వెంకట రవికుమార్ మాట్లాడుతూ వాసవి క్లబ్ నెల్లూరు సిటీ ఆధ్వర్యంలో 2వ సంవత్సరం జరిగిన ముగ్గుల పోటీలో 6 సంవత్సరాల చిన్నారి వయసు నుంచి 70 సంవత్సరాల వృద్ధురాల వరకు ముగ్గుల పోటీల్లో పాల్గొని.. వారి నైపుణ్యాన్ని ప్రదర్శన చూసుకుంటే ఎంతో ఆనందాన్ని కలిగించిందన్నారు.సంక్రాంతి పండుగలో మహిళలు ఎంతో ఆనందంగా ముగ్గులు వేశారని సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం వాసవి క్లబ్ నెల్లూరు సిటీ సెక్రటరీ పాదర్తి బాలాజీ మాట్లాడుతూ వాసవి క్లబ్ నెల్లూరుసిటీ ఆధ్వర్యంలో రెండవసారి ఘనంగా ముగ్గుల పోటీలు నిర్వహించామన్నారు. ఈ ముగ్గుల పోటీల్లో మహిళలు పాల్గొని.. ఎంతో ఆనందంగా ముగ్గులు వేసి.. అందర్నీ ఆకట్టుకున్నారన్నారు. ఈ ముగ్గుల పోటీలో కార్యక్రమానికి సహాయ, సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.రాబోయే రోజుల్లో మరెన్నో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్





నెల్లూరుసిటీ అధ్యక్షులు చలువాది నాగేశ్వరరావు,కోశాధికారి పబ్బిశెట్టి నందకిషోర్,మోహన్ రావు,క్లబ్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా

# శ్రీ నీలకంఠేశ్వరస్వామి రథోత్సవం

◆ శివ నామస్మరణతో మారుమోగిన స్వామి రథోత్సవం ◆ పాల్గొన్న అధికారులు ప్రజా ప్రతినిధులు

◆ భారీ జనసంద్రం మధ్య ఊరేగిన రథోత్సవం ◆ డీఎస్పి ఉపేంద్ర బాబు ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు

**ఎమ్మిగనూరు, జనవరి 15 నవభూమి:** కర్నూలు జిల్లా ఎమ్మిగనూరులో నీలకంఠేశ్వర నమో నమో నమః అంటూ శివనామస్మరణల మధ్య నీలకంఠేశ్వర స్వామి రథోత్సవం అంగరంగ వైభవంగా కన్నుల పండువగా బుధవారం సాగింది. నీలకంఠేశ్వర స్వామి రథోత్సవాన్ని తిలకించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో నలుమూలల నుండి పాల్గొన్నారు. ప్రతి ఏటా 5 రోజులపాటు జాతర మహోత్సవాలు నిర్వహిస్తున్నారు. శ్రీ నీలకంఠేశ్వర స్వామి ఆలయ ధర్మకర్తలు కార్యక్రమాలు ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. నీలకంఠేశ్వరుడి ఉత్సవాల్లో భాగంగా తొలి రోజైన పుష్ప రథారోహన మహోత్సవం తో పాటు పార్వతీ పరమేశ్వరులకు కల్యాణం నిర్వహించారు. ఈ కల్యాణాన్ని ప్రతి ఏడాది మాదిరిగానే ఈ ఏడాదికూడా చేనేత కుటుంబ వంశస్థులు ఆలయ ధర్మకర్త మాచాని నీలం మురళీధర్, మాచాని నాగరాజు,మాచాని శివశంకర్, శ్రీ నీలకంఠేశ్వర స్వామి ఆలయ కమిటీ సభ్యులు, మచాని సామాజికవర్గం నిర్వహించారు. వరుడు తరుపున గడిగే కుటుంబీకులు, వధువు తరుపున బండా కుటుంబీకులు వ్యవహరించగా, చేనేత కుటుంబానికి చెందిన మాచని కుటుంబం ఈ కల్యాణాన్ని నిర్వహించింది.శ్రీ నీలకంఠేశ్వర స్వామి రథోత్సవం సందర్భంగా కర్ణాటక శిల్పి విరూపన్న రథాన్ని తయారు చేయగా, రథోత్సవం కోసం ఓ ఇనుప గోలుసును బ్రిటిష్ వారి హయాంలో చెన్నై నుంచి తెచ్చి అమర్చారు, కర్నూలు జిల్లా ఎస్పీ బిందు మాధవ్, ఆదేశాల మేరకు డీఎస్పీ ఉపేంద్ర బాబు, పట్టణ సీఐ శ్రీనివాసులు, పట్టణ ఎస్ఐ నాయక్, ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు భారీగా





ఏర్పాటు చేశారు. ఈ రథోత్సవ కార్యక్రమానికి అన్ని వివిధ రాజకీయ పార్టీ నేతలు ఎమ్మిగనూరు తెదేపా ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి, కర్నూల్ ఎంపీ బస్తిపాటి నాగరాజు, తెదేపా జిల్లా అధ్యక్షులు పాలకుర్తి తిక్కరెడ్డి,వైసిపి ఇన్చార్జి బుట్టా రేణుక, వైసీపీ మాజీ ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి, వైసీపీ సీనియర్ నాయకులు జగన్ మోహన్ రెడ్డి, వై రుద్రగౌడ్ , మంత్రాలయం తెదేపా ఇంచార్జి రాఘవేంద్ర రెడ్డి, పలువు రాజకీయ నేతలు, పోలీస్ సిబ్బంది, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు ,రాష్ట్ర నలుమూలల నుంచి కాకుండా తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.

## వైసిపి నెల్లూరు నగర నియోజకవర్గం కార్యాలయంలో సందడిగా సాగిన కనుమ పండుగ సంబరాలు





**నెల్లూరు,జనవరి 15, నవభూమి:**:నెల్లూరు నగరంలోని రాంజీ నగర్ ప్రాంతంలో ఉన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు నగర నియోజకవర్గ కార్యాలయం లో కనుమ పండుగ సంబరాలు సందడిగా సాగాయి. ఈ సందర్భంగా మహిళలు చేసిన కోలాట నృత్యాలను వైసిపి సిటీ ఇంచార్జ్,ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తిలకించి.. పార్టీ నాయకులు,మిత్రులతో కలిసి సందడిగా గడిపారు.అనంతరం డూడూ బసవన్నలు చేసిన విన్యాసాలతో సరికొత్త పండుగ శోభను సంతరించుకుంది.బసవన్నలను చంద్రశేఖర్ ఆప్యాయంగా దగ్గరికి తీసుకొని... వాటికి పండ్లను తినిపించారు.ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా యువజన అధ్యక్షులు,కార్పొరేటర్ ఊటుకూరు నాగార్జున,పాల్గొన్నారు.

## కొండ్రెడ్డి ఆశీస్సులు తీసుకున్న తిరుపతయ్య



**నెల్లూరు,జనవరి 15, నవభూమి:**: కనుమ పండుగ పర్వదినం సందర్భంగా ఆదాల ప్రభాకర్ రెడ్డి కార్యాలయంలో నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డిని మర్యాదపూర్వకంగా జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం నాయకులు పాశం తిరుపతయ్య కలసి.. ఫలాలను అందజేసి.. కనుమ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం పాశం తిరుపతి విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి ఆశీస్సులు తీసుకున్నారు.

## సీఐని కలసిన బీఎస్పీ నాయకులు

**బాపట్ల – నవభూమి :** బాపట్ల పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా నూతనంగా నియమితులైన ఆర్.రాంబాబుని బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు కాగిత కోటేశ్వరరావు,బీఎస్పీ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఎస్పీ నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ గుదే రాజారావు,గడ్డం ఏలియా,పాలపర్తి సంతమ్మ,మెండాల ర ఏపూరి జోసఫ్,కన్నెగంటి జాన్ వెస్లీ,తమలపాకుల భాస్కరరావు, తదితరులు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.



### మల్లికార్జున స్వామి దేవాలయం,ధర్మరాజు దేవాలయాలకు

# పునర్ వైభవం తీసుకొని వస్తాం

- రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి
- దేవాలయాలను పరిశీలించిన మంత్రులు రామనారాయణరెడ్డి,నారాయణ





**నెల్లూరు,జనవరి 14,నవభూమి:**:నెల్లూరు నగరంలో నవాబ్ పేటలోని పురాతన శ్రీ భ్రమరాంబిక సమేత మల్లికార్జున స్వామి దేవాలయం,ధర్మరాజు దేవాలయాలకు పునర్ వైభవం తీసుకొని వస్తామని రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు.మంగళవారం పురపాలక,పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణతో కలిసి నగరంలోని నవాపేటలోని ధర్మరాజు ఆలయం,శివాలయం లను పరిశీలించారు.దేవాదాయ, మున్సిపల్ అధికారులతో శివాలయ పునర్నిర్మాణం గురించి చర్చించారు.ఈ సందర్భంగా రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని పురాతన దేవాలయాలను పునః నిర్మించి జీర్ణోద్ధారణ చేస్తామన్నారు.గతంలో శివాలయ పునర్నిర్మాణం కొరకు అనేక ప్రయత్నాలు జరిగినప్పటికీ,కనీసం నిర్మాణ పనులు టెండర్ దశ కూడా దాటలేదన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్రంలోని ఎటువంటి దేవాలయాలనైనా పునర్ నిర్మించాలంటే ఆగమపండితుల సలహా మేరకే చేయాలని నిర్ణయించామన్నారు.ఆగమ పండితులు,ఆలయ స్రపతులు, ఆగమోక్త నియమాలు,అధికారుల అధ్యయనాలు,అందరి సూచనలు సలహాలు మేరకు పునర్నిర్మాణ పనులు త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. అదేవిధంగా ధర్మరాజు దేవాలయం పరిసరాలను పరిశీలించామని, అనేక ఏళ్లుగా 24 కుటుంబాల వారు దేవాలయ భూముల్లోనే నివాసముంటున్నందున,కోర్టు ఆదేశాల మేరకు వారికి వేరే ప్రదేశంలో జిల్లా కలెక్టర్ ద్వారా ఇళ్లు కట్టించే కార్యక్రమం చేపడతామన్నారు.మంత్రి నారాయణ మాట్లాడుతూ గత ఆరు మాసాలుగా అనేకసార్లు నెల్లూరు నగరంలోని పురాతన దేవాలయాలను ఆధునికరించాలని భావించి తదనుగుణంగా చర్యలు చేపడుతున్నామన్నారు.దేవాలయాల పునర్నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేయించి,నిర్ణీత కాల పరిమితి పెట్టుకొని పూర్తి చేస్తామన్నారు.అన్ని పనులు ప్రణాళికబద్ధంగా చేపడతామన్నారు.దేవాలయాల పునర్నిర్మాణం కోసం నిధులు మంజూరుకు కృషి చేసిన సహచర మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి నెల్లూరు నగర ప్రజల తరపున కృతజ్ఞతలన్నారు.అదేవిధంగా కోర్టు వివాదంలో ఉన్న ధర్మరాజు దేవాలయ భూముల ఆక్రమణ సమస్య ను పరిష్కరించిన తర్వాతే వారిని ఖాళీ చేయించడం జరుగుతుందన్నారు. ఎవరినీ ఎటువంటి ఇబ్బంది పెట్టే ఉద్దేశాలు లేవన్నారు.ఆ తర్వాత ఇరువురు మంత్రులు బోడిగాడితోట లోని స్మశాన వాటికను పరిశీలించారు. స్మశాన వాటికకు అవసరమైన సౌకర్యాలు కల్పన, శివతాండవం చేసే శివుని రూపంతో విగ్రహం తదితర పనులను త్వరలోనే చేపడతామన్నారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ అడిషనల్ కమిషనర్ ఓవి నందన్,దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ జనార్దన్ రెడ్డి,దేవాలయ ఈవో కవిత, ఇతర అధికారులు,స్థానిక నాయకులు, పాల్గొన్నారు.

# ఆరోగ్యసహాయకుల పునర్నియామకం తక్షణమే చేపట్టాలి

### అంటున్న ఉమ్మడి విశాఖ జిల్లా కన్వీనర్ పిఎన్‌విఎస్ ప్రసాద్

**అనకాపల్లి –నవభూమి:** జిల్లా ఎస్ రాయవరం మండల కేంద్రం సర్వసిద్ధి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో హెల్త్ అసిస్టెంట్ గా విధులు నిర్వహించిన పి ఎన్ వి ఎస్ ప్రసాద్ స్థానిక ఎలక్ట్రానిక్ మీడియా, ప్రింట్ మీడియా మిత్రులతో మాట్లాడుతూ బితమను ఉద్యోగాల నుంచి తొలగించి నలభై రోజులు దాటుతున్నా నేటికీ పునర్నియామకం చేయకపోవడంపై ఆరోగ్యసహాయకులు తీవ్ర ఆందోళనలో వున్నారులి. ఇదే విషయాన్ని ప్రభుత్వానికి, అధికారులకు తెలియజేప్పేందుకు రాష్ట్రవ్యాప్తంగా బుధవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తున్నామని తొలగింపుకు గురైన ఆరోగ్యసహాయకుల సంఘం రాష్ట్ర నాయకులు జి ఎస్ వి ప్రసాద్ పిలుపుమేరకు మీ ద్వారా ప్రభుత్వానికి విన్నవించుకుంటున్నామని పి.ఎన్. వి .ఎస్ ప్రసాద్ తెలిపారు. మెరిట్ లో ఉండి కూడా తాము ఉద్యోగాలు నుంచి తొలగింపుకు గురికావడం తీవ్ర బాధనిపిస్తోందన్నారు. హైకోర్టు ఇచ్చిన తీర్పు అనుసరించి తక్షణమే మెరిట్ జాబితాను సిద్ధం చేసి అర్హులైన వారందరికీ న్యాయం చేయాలని కోరారు.ఆరోగ్యసహాయకుల ఆవశ్యకత గుర్తించిన కేంద్రం!ముఖ్యంగా, వైద్య ఆరోగ్య శాఖలో గ్రామీణ స్థాయిలో ప్రజారోగ్యాన్ని కాపాడేందుకు, మలేరియా, డెంగ్యూ, ఫైలేరియా ,చికెన్ గునియా మెదడువాపు వంటి కీటక జీవిత వ్యాధులను పూర్తిగా నిర్మూలించేందుకు ఆరోగ్యసహాయకుల అవసరం, ఆవశ్యకత ఎంతైనా వుందని ఇటీవలే కేంద్రప్రభుత్వం కూడా అన్ని రాష్ట్రాలకు ప్రత్యేక లేఖ రాసిన విషయాన్ని ఈ సందర్భంగా ఉమ్మడి విశాఖ జిల్లా కన్వీనర్ పి.ఎన్. వి .ఎస్.ప్రసాద్ గుర్తు చేశారు. ముఖ్యంగా, 2002 లో అప్పటి బిఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం ఇచ్చిన డీఎస్సీ నోటిఫికేషన్ ద్వారా రాత పరీక్ష రాసి ఏళ్ల తరబడి ఉద్యోగాలు చేస్తున్న వారే ఇప్పుడు ఉద్యోగాలు కోల్పోయి బాధితులుగా మారాల్సిన దుస్థితి ఏర్పడిందనిలి వారు వాపోతున్నారు. ఆనాటి నుంచి నేటి వరకూ ఈ ఉద్యోగాలకు 22 సంవత్సరాలుగా ఎలాంటి నోటిఫికేషన్ లేనందున అదే మెరిట్ జాబితా ఆధారంగా ఏళ్ల తరబడి పనిచేసిన అపార అనుభవం వున్నా ఆరోగ్యసహా3యకులను పునర్నియమించాలని వారు విన్నవించారు. తద్వారా కేంద్రం చెబుతున్నట్లు గ్రామీణ స్థాయిలో ఆరోగ్య వ్యవస్థను బలోపేతం చేసే అవకాశం ఉంటుందన్నారు. ఇదే విషయాన్ని బిరాష్ట్రప్రభుత్వం సానుకూలతతో ఆలోచించి వీలైనంత ఎక్కువ మందికి అవకాశం కల్పించాలనిలి పి ఎన్ వి ఎస్ ప్రసాద్ వీరితోపాటు దేవరాజ్, జివి రమణ, డి సి హెచ్ ప్రసాద్, ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు .

# 17న దివ్యాంగులకు ప్రత్యేక గ్రీవెన్స్

**బాపట్ల – నవభూమి :** ప్రతి నెల మూడవ శుక్రవారం దివ్యాంగులకు ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమంలో భాగంగా 17వ తేదీన బాపట్ల కలెక్టర్ కార్యాలయంలోని పి.జి.ఆర్.యస్ హాల్‌లో జరుగుతుందని విభిన్న ప్రతిభావంతుల,హిజ్రాలు, వయో వృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు జి.అర్చన బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఉదయం 10 గంటలు నుంచి జిల్లా కలెక్టర్ వెంకట మురళి అధ్యక్షతన దివ్యాంగులకి ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు,జిల్లా అధికారులు అందరూ ఈ కార్యక్రమంలో హాజరు అవుతారన్నారు.జిల్లాలోని దివ్యాంగులు తమ సమస్యలు పరిష్కారినికి ఈ వేదికను ఉపయోగించుకోవాలని ఆమె కోరారు.